## భారత్‌ను అమెరికాకు అమ్మేశారు

మొదటి తరువాయి

అమెరికా సుప్రీంకోర్టు తీర్పుతో ఆదేశంతో ట్రేడ్ ఒప్పందాలను వదులుకోవాలని ఇతర దేశాలు నిర్ణయం తీసుకుంటే, మోదీ మాత్రం మౌనంగా ఉండిపోయారని రాహుల్ విమర్శించారు. 'ఇదే వేదిక నుంచి మోదీని సవాలు చేస్తున్నాను. డీల్‌పై అమెరికా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినందున ఆ దేశంతో వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలి. ట్రంప్ ఒత్తిడి కారణంగానే డీల్‌ను మోదీ రద్దు చేసుకున్నారు. భారతదేశం అత్యధిక జనాభా కలిగిన దేశం. డాటా కూడా పెద్దదే. కానీ మోదీ మన డాటాను అమెరికాకు ఇచ్చేశారు. ఆయన మీద ఒత్తిడి లేకపోతే ఆ పని చేసేవారు కాదు. తన ప్రతిష్ట, రాజకీయ భవిష్యత్తును కాపాడుకునేందుకు దేశాన్ని ఆయన అమ్మేశారు' అని మోదీపై రాహుల్ తీవ్ర విమర్శలు చేశారు.

## నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

మొదటి తరువాయి



507949 మంది కలిపి మొత్తం 997075 మంది పరీక్షలకు హాజరుకానున్నారని వెల్లడించారు. పరీక్ష కేంద్రానికి 5 నిమిషాలు ఆలస్యంగా వచ్చినా అనుమతిస్తామని తెలిపారు. విద్యార్థుల రవాణాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతుందని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు, గోడ గడియారాలు ఏర్పాటు చేశామన్నారు. పరీక్షల సమయంలో ఒత్తిడి, ఆందోళన, మానసిక ఆవేదన లాంటి సమస్యలను అధిగమించేందుకు 14416, 80693 91416 నెంబర్లను అందుబాటులోకి తెచ్చామని, విద్యార్థులు ఈ నెంబర్లకు ఫోన్ చేసి కౌన్సెలింగ్ సేవలు పొందవచ్చని కృష్ణ ఆదిత్య తెలిపారు.

## కేరళ..ఇకనుంచి కేరళం

మొదటి తరువాయి

అసెంబ్లీ ఆమోదం తెలిపింది. అయితే.. కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు కొన్ని మార్పుల అనంతరం కేరళ అసెంబ్లీ మరోసారి ఆ తీర్మానాన్ని ఆమోదించింది. ఆ తర్వాత ఇది ఇన్నాళ్లూ కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉండగా.. ఎట్టకేలకు మంగళవారం గ్రీన్ సిగ్నల్ లభించింది. ఢిల్లీలో ఇటీవల ప్రారంభమైన నూతన 'సేవా తీర్థం' భవనంలో జరిగిన మొదటి క్యాబినెట్ సమావేశం ఇది. మొదటి తీర్మానాన్ని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ సమీక్షించిన అనంతరం.. కొన్ని సాంకేతిక మార్పులతో కేరళ అసెంబ్లీ రెండోసారి ఈ తీర్మానాన్ని ఆమోదించింది. ఈ తీర్మానాన్ని ప్రతిపాదించిన ఆ రాష్ట్ర సీఎం పినరయి విజయన్.. రాజ్యాంగంలోని మూడో అధికరణ ప్రకారం.. ఎనిమిదవ షెడ్యూల్‌లో చేర్చిన అన్ని భాషలలో 'కేరళం'గా సవరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. తీర్మానాన్ని ప్రతిపాదిస్తున్న సందర్భంలో ఆయన మాట్లాడుతూ.. మలయాళంలో రాష్ట్రాన్ని 'కేరళం' అని పిలుస్తారని, జాతీయ స్వాతంత్ర్య పోరాట సమయం నుంచి మలయాళం మాట్లాడే వర్గాల కోసం ఐక్య కేరళను ఏర్పాటు చేయాలనే డిమాండ్ బలంగా ఉద్భవించిందని అన్నారు.

## మంత్రుల మాటలకు, సీఎం మాటలకు పొంతన లేదు

మొదటి తరువాయి

మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి విరుచుకుపడ్డారు. మంగళవారం వరంగల్‌లో నిర్మాణంలో ఉన్న 24 అంతస్తుల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులను మాజీ మంత్రి పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దేవాదుల ప్రాజెక్ట్‌ను తాము సందర్శించిన వెంటనే సీఎం రివ్యూ చేశారని.. తాము తట్టిలేపితేనే సీఎం నిద్ర లేస్తున్నారని వ్యాఖ్యానించారు. దేవాదుల ప్రాజెక్ట్ మొదటి ప్రాధాన్యమని చెబుతూనే పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. గోదావరి నీళ్లను పొలాలకు మళ్లించింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని.. కాంగ్రెస్ ఏమీ చేయలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పేర్కొన్నారు. అసెంబ్లీలో కెమెరా తిప్పకుండా, మైక్ కట్ చేయకుండా చర్చించే దమ్ము సీఎంకు ఉందా అని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. దేవాదుల ప్రాజెక్ట్‌లో 90 శాతం పనులు పూర్తయ్యాయని, 10 శాతం మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని.. త్వరలో పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. పేదల కోసం కేసీఆర్ హెల్త్ సిటీ నిర్మిస్తే.. రేవంత్ రెడ్డి ఫ్యూచర్ సిటీ కోసం పనిచేస్తున్నారని విమర్శించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం రేవంత్ రెడ్డిదని.. పేదల కోసం పనిచేసే ఆలోచన కేసీఆర్‌ది అని ఆరోపించారు. వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిపై నిర్లక్ష్యం చేయవద్దని హరీశ్ రావు అన్నారు. కేసీఆర్‌కు పేరు వస్తుందని పనులు చేయట్లేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యం కారణంగా ఆసుపత్రి ప్రారంభం కావట్లేదని విమర్శించారు. రెండేళ్లు ఓపిక పట్టామని.. ఇక నిలదీస్తామని, గల్లా పట్టి అడుగుతామని హెచ్చరించారు. అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే బీఆర్ఎస్ నిరసన దీక్షలకు దిగుతుందని వార్నింగ్ ఇచ్చారు. వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో ఏడాదిన్నరగా గుండె శస్త్ర చికిత్సలు ఆగిపోయాయని తెలిపారు. ఎంజీఎంలో 3 ఆక్సిజన్ జనరేషన్ ప్లాంట్లు పెట్టామని, ఇప్పుడు ఒక్కటి కూడా పనిచేయట్లేదని ఆయన విమర్శలు గుప్పించారు.

## ఉక్రెయిన్‌కు నాటో దేశాల అణుబాంబు టెక్నాలజీ

మొదటి తరువాయి

అవకాశాలు ఉన్నట్లు రష్యా ఇంటెలిజెన్స్ పేర్కొన్నది. అయితే నాటోలో కీలకమైన జర్మనీ మాత్రం ఈ ప్రక్రియను వ్యతిరేకిస్తున్నట్లు రిపోర్టులో తెలిపారు. ఒకవేళ నాటో దేశాలు ఉక్రెయిన్‌కు అణు టెక్నాలజీ అందిస్తే అప్పుడు ఆ బాధ్యత వారిపైనే ఉంటుందని రష్యా పేర్కొన్నది.

## మావోయిస్ట్ పార్టీకి భారీ దెబ్బ

మొదటి తరువాయి

అలియాస్ సంగ్రామ్, తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి బడే చొక్కారావు అలియాస్ దామోదర్, రాష్ట్ర కమిటీ సభ్యుడు నూనె నర్సింహారెడ్డి అలియాస్ గంగన్న లొంగిపోయారు. ఈ సందర్భంగా శివధర్‌రెడ్డి మాట్లాడుతూ.. నలుగురు అగ్రనేతలు లొంగిపోవడం ద్వారా మావోయిస్టు పార్టీ అత్యున్నత సంస్థాగత నిర్మాణం పతనమైందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభ్యర్థన మేరకు లొంగిపోతున్న మావోయిస్టుల పునరావాసానికి కట్టుబడి ఉంటామని, వారి ప్రాణాలకు తమ ప్రాణాలు అడ్డువేసి కాపాడుతామని ప్రకటించారు. గతేడాది నుంచి నేటి వరకు నలుగురు కేంద్ర కమిటీ సభ్యులు, 16 మంది రాష్ట్ర కమిటీ సభ్యులు, 26 మంది జిల్లా కమిటీల సభ్యులు, 85 మంది ఏరియా కమిటీ సభ్యులతోపాటు 460 మంది మావోయిస్టు పార్టీ కార్యకర్తలు కలిపి మొత్తం 591 మంది లొంగిపోయారని వెల్లడించారు. లొంగుబాటే కాకుండా తెలంగాణ ఎస్ఐబీ తీసుకున్న చర్యల వల్ల వీరు ఆయుధాలు కూడా అప్పగించారని, మొత్తం 142 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. మావోయిస్టు పార్టీ సంస్థాగత నిర్మాణం కుప్పకూలే దిశగా సాగుతుందన్న విషయాన్ని ఈ పరిణామాలు స్పష్టం చేస్తున్నాయని పేర్కొన్నారు.

కేంద్ర కమిటీలో మరో ముగ్గురే..

మావోయిస్టులకు మద్దతిచ్చే వర్గాలు క్షీణించడం, క్యాడర్ల కదలికలపై పరిమితులు పెరగ డం, నిరంతర కూంబింగ్ చర్యలు, సిద్ధాంతపరమైన అసంతృప్తి నేపథ్యంలో.. మిగిలిన వారిలోనూ తీవ్రమైన అంతర్మథనం జరుగుతోందని డీజీపీ శివధర్‌రెడ్డి అన్నారు. ఇంకా కేంద్ర కమిటీలో ముగ్గురు సభ్యులు ముప్పాళ్ల లక్ష్మణరావు, మిసిర్ బెస్రా, నరహరి ఉన్నారని, వీరిలో లక్ష్మణరావు అడవుల్లో లేరని, ఆయన వృద్ధాప్య సమస్యలతో ఎక్కడో చికిత్స పొందుతున్నట్లుగా సమాచారం ఉందని తెలిపారు. లక్ష్మణరావు, ఆయన భార్య జోడేబాయి కూడా ముందుకొచ్చి లొంగిపోతే వారికి మెరుగైన వైద్య చికిత్స అందిస్తామని హామీ ఇచ్చారు. మావోయిస్టు పార్టీలో తెలంగాణకు చెందినవారు ఇంకా 11 మంది వివిధ క్యాడర్లలో పలు రాష్ట్రాల్లో పనిచేస్తున్నారని, వారంతా కూడా త్వరగా వచ్చి జనజీవన స్రవంతిలో కలవాలని పిలుపునిచ్చారు. అగ్రనేతల లొంగుబాటు విషయంలో చొరవ చూపి మానవతా దృక్పథంతో చర్యలు తీసుకున్న స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబీ) ఐజీ సుమతి, ఆమె సిబ్బందిని డీజీపీ అభినందించారు. ఇదిలా ఉండగా.. త్వరలో మావోయిస్టు పార్టీలోని వివిధ క్యాడర్లకు చెందిన 50 మందికి పైగా ఆయుధాలతో లొంగిపోనున్నట్లు సమాచార



## త్వరలో 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ 2.0'

మొదటి తరువాయి

మంగళవారం జూబ్లీహిల్స్ లోని జేఆర్సీ కన్వెన్షన్ సెంటర్ లో ది ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ(ఫ్యాప్సీ) ఆధ్వర్యంలో నిర్వహించిన 'గ్రోత్ ఎక్స్ 2026' సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... గ్రోత్ అంటే యాదృచ్ఛికంగా వచ్చేది కాదని, భావి తరాల భవిష్యత్తు కోసం శాస్త్రీయంగా, ప్రణాళికాబద్ధంగా రూపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆ దిశగానే రాష్ట్ర ప్రభుత్వం 'తెలంగాణ విజన్ 2047' ను రూపొందించిందన్నారు. ప్రస్తుతం 200 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఉన్న తెలంగాణను, 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్లకు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చాలన్నదే తమ లక్ష్యమని పునరుద్ఘాటించారు. ఈ లక్ష్య సాధనకు, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి 'క్యూర్ – ప్యూర్ – రేర్' అనే త్రిముఖ




వ్యూహానికి శ్రీకారం చుట్టి అమలు చేస్తున్నామ న్నారు. నగరం నుంచి గ్రామం వరకు ప్రతి ప్రాంతాన్ని వృద్ధి పథంలోకి తీసుకెళ్లడమే తమ అజెండా అని స్పష్టం చేశారు. ఏఐ, ఇండస్ట్రీ 5.0 లాంటి టెక్నాలజీస్ తో వర్క్ కల్చర్ లో మార్పు వచ్చిందని, రాబోయే రోజుల్లో కంపెనీల కంటే 'ఎకో సిస్టం'కే ప్రాధాన్యత ఉంటుందన్నారు. అందుకే... భవిష్యత్తు కోసం ఎదురు చూడకుండా దానినే నిర్మించాలనే దృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్నామన్నారు. పరిశ్రమలకు కేవలం అనుమతులు ఇచ్చే వ్యవస్థలా కాకుండా, వారితో కలిసి నడిచే భాగస్వామిగా ఉంటుందని, రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకు రావాలని పారిశ్రామికవేత్తలను ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు, ప్రముఖ వైద్యులు డా.నాగేశ్వర్ రెడ్డి, ఫ్యాప్సీ ప్రెసిడెంట్ ఆర్.రవి కుమార్, స్కై రూట్ ఏరో స్పేస్ ప్రతినిధి పవన్, గ్రోత్ ఎక్స్ 2026 కన్వీనర్ పంకజ్ దివాన్ తదితరులు పాల్గొన్నారు.

## జీహెచ్ఎంసీను పాగా వేస్తాం

మొదటి తరువాయి

కౌన్సిలర్లతో కలిసి ఆలయానికి వచ్చినట్లు తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. భాగ్యలక్ష్మి ఆలయం ఎంతో పవర్‌ఫుల్ అని, భవిష్యత్తులో బీజేపీ అధికారంలోకి వస్తే పంజాబ్‌లోని స్వర్ణ దేవాలయం తరహాలో ఈ ఆలయాన్నీ గోడలెన్ టెంపుల్‌గా అభివృద్ధి చేస్తామన్నారు. పాతబస్తీ హిందువులకు భాగ్యలక్ష్మి అమ్మవారు రక్షణగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. గతంలో ప్రజా సంగ్రామ యాత్రను భాగ్యలక్ష్మి అమ్మవారి ఆశీస్సులతో ప్రారంభించామని, కేసీఆర్ ప్రభుత్వ అడ్డంకులను
ఎదుర్కొని 1640 కిలోమీటర్ల పాదయాత్రను విజయవంతంగా పూర్తి చేశామని బండి సంజయ్ తెలిపారు. హైదరాబాద్‌లో హిందూ సమాజానికి ఏ



ఆపద వచ్చినా అడ్డుకునేందుకు బీజేపీ సిద్ధంగా ఉందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్ర విమర్శలు చేసిన బండి సంజయ్.. ఆలయాలపై దాడులు జరుగుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదని ఆరోపించారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మ ఆలయం, బంజారాహిల్స్ పెద్దమ్మ ఆలయం, శంషాబాద్ ఆలయాలపై దాడులు జరిగాయన్నారు. బాన్సువాడలో హిందువులపై రాళ్లదాడి జరిగినా బాధ్యులపై చర్యలు తీసుకోవడం లేదని, అమాయకులను అరెస్ట్ చేయడం సరికాదని కేంద్ర మంత్రి మండిపడ్డారు. పోలీసులు అక్రమ అరెస్టులను ఆపాలని హెచ్చరించారు. అవసరమైతే తానే బాన్సువాడకు వెళ్లి హిందువులకు రక్షణగా నిలుస్తానన్నారు. హైదరాబాద్ అభివృద్ధి కేంద్ర నిధులతోనే జరుగుతోందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ఉద్యోగులకు బకాయిలు, మహిళలకు ఆర్థిక సాయం, నిరుద్యోగ భృతి వంటి హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ అధికార దుర్వినియోగం

మొదటి తరువాయి

బీఆర్ఎస్ అభ్యర్థులను భయభ్రాంతులకు గురి చేసి కాంగ్రెస్ నాయకులు ఏడు మున్సిపల్ స్థానాల్లో గెలుపొంది అప్రజాస్వామికంగా 22 స్థానాలను దక్కించుకున్నారని విమర్శించారు. కొన్ని మున్సిపాలిటీల్లో ప్రజా తీర్పును అపహాస్యం చేసేలా వ్యవహరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంచిర్యాల జిల్లా క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్ సంపూర్ణ ఆధిపత్యాన్ని ప్రదర్శించిందని తెలిపారు. సీఎం, స్థానిక మంత్రి సూచనలకు అనుగుణంగా అధికారగణం తొత్తులుగా మారి ప్రజా తీర్పును అపహాస్యం చేశారని ఆరోపించారు. మరికొన్ని మున్సిపాలిటీల్లోనూ ఇదే రీతిన వ్యవహరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా కౌన్సిలర్లపై అసభ్యంగా ప్రవర్తించినా కనీసం మంత్రి స్పందించలేదన్నారు. దేశ చరిత్రలో ఇంత ఘోరమైన రాజకీయం ఎన్నడూ లేదన్నారు. మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పోలీసులను బూతులు తిట్టినా కేసు పెట్టలేదని గుర్తు చేశారు. బీజేపీ ఎంపీ అరవింద్ పోలీసులను నోటికొచ్చినట్టు తిట్టినా కేసులు పెట్టలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకుల అధికార దుర్వినియోగాన్ని అడ్డుకునే ప్రయత్నం చేసిన బీఆర్ఎస్ కార్యకర్తలపై కేసులు పెట్టడం ఇదెక్కడి



న్యాయమని ప్రశ్నించారు.

**ప్రలోభాలకు గురి చేసినా లొంగలేదు**

బీఆర్ఎస్ కౌన్సిలర్లకు కాంగ్రెస్ నాయకులు రూ.3 కోట్ల ఆఫర్ ఇచ్చినా తమ కౌన్సిలర్లు లొంగలేదని కేటీఆర్ అన్నారు. సీపీఐ కౌన్సిలర్లు నిబద్ధతతో పొత్తు ధర్మాన్ని పాటిస్తున్నారని తెలిపారు. బాల్క సుమన్‌ను జైలుపాలు చేశామని అనుకోవడం సరికాదని, ఆయనకు జైలు కొత్త కాదని అన్నారు. ఆరు నెలలు వివిధ సందర్భాల్లో జైలులో ఉన్నారని గుర్తు చేశారు. జైలులో పెడితే భయపడతారనుకుంటే పొరపాటేనని, రేవంత్‌రెడ్డి మళ్లీ చిప్పకూడు తినే సమయం వస్తుందని అన్నారు. పోలీసులను బూతులు తిడితే కేసులు పెట్టని డీజీపీ.. బీఆర్ఎస్ నాయకులపై మాత్రం కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారని ఆరోపించారు. రాబోయే కాలంలో తిరిగి రాష్ట్రంలో గులాబీ జెండా ఎగురుతుందని, ఇప్పుడు చేస్తున్న అరాచకాలను మర్చిపోమని అన్నారు. రాజ్యాంగాన్ని, చట్టాలను తుంగలో తొక్కుతున్న వారిని వదలమని, క్యాతన్‌పల్లి, ఇబ్రహీంపట్నం, ఖానాపూర్‌లో వెంటనే చైర్మన్, వైస్‌చైర్మన్ ఎన్నిక నిర్వహించాలని డిమాండ్ చేశారు. నిజాయితీగా ఎన్నిక జరిగే విధంగా చూడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందన్నారు. అధికారుల ముసుగులో అధికార పార్టీకి వత్తాసు పలికే వారిని వదలమని, క్యాతన్‌పల్లిలో మహిళా కౌన్సిలర్లపై అసభ్యంగా వ్యవహరించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మిపై సైతం కేసు పెట్టారని, ప్రజాస్వామ్యాన్ని అగౌరవపరుస్తున్న కాంగ్రెస్ నాయకులకు ప్రజలు బుద్ధిచెప్పే రోజు వస్తుందని అన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలపై కేంద్ర మంత్రులను కలిసిన తపస్ తెలంగాణ రాష్ట్ర శాఖ

(అక్షర వేదం ప్రతినిధి, న్యూఢిల్లీ )

యూనిఫైడ్ సర్వీస్ రూల్స్, ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు ఓటు హక్కు టెట్ మినహాయింపు ప్రకటన మేడ్ దూరవిద్య ద్వారా చేసుకునే వెసులుబాటుకు వంటి పలు అంశాలపై వినతులు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్ ) ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం కేంద్ర మంత్రులను కలిసి సమగ్ర వినతిపత్రాలు సమర్పించింది.కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను కలిసి తెలంగాణలో యూనిఫైడ్ సర్వీస్ రూల్స్ అమలు చేయాలని, రాష్ట్రపతి ఉత్తర్వుల్లో సవరణలు చేసి ప్రభుత్వ--పంచాయతీరాజ్ ఉపాధ్యాయులను ఒకే లోకల్ కేడర్‌లో చేర్చాలని కోరింది. రెండు దశాబ్దాలుగా నిలిచిపోయిన ప్రమోషన్లు వెంటనే అమలు చేసి, ఎం. ఇఒ , డి.ఇఒ వంటి పర్యవేక్షణ హోదాల్లో ఖాళీలను భర్తీ చేయాలని విజ్ఞప్తి చేసింది.




కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ను కలిసి కొత్త పన్ను విధానంలో స్టాండర్డ్ డిడక్షన్ పెంపు, పన్ను మినహాయింపు పరిమితి పెంపు, హౌస్ లోన్, హెల్త్ ఇన్సూరెన్స్, 80సి తదితర సెక్షన్లలో రాయితీలు విస్తరించాలని కోరింది. పాత పన్ను విధాన స్లాబ్‌లను కూడా సవరించాలని అభ్యర్థించింది.కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను కలిసి టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రాథమిక, ఉన్నత ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఓటుహక్కు కల్పించేందుకు రాజ్యాంగ సవరణ చేయాలని కోరింది. అలాగే ఎం.ఇడి కోర్సును ఓపెన్ లేదా దూరవిద్యా విధానంలో కొనసాగించాలని, సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో టెట్ లేని ఇన్-సర్వీస్ ఉపాధ్యాయుల ఉద్యోగ భద్రత, పదోన్నతుల రక్షణ కోసం ఆర్ టి ఈ చట్టం సెక్షన్ 23లో సవరణ చేయాలని విజ్ఞప్తి చేసింది.సుమారు 70 వేల ప్రభుత్వ, స్థానిక సంస్థల ఉపాధ్యాయులు మరియు రెండు లక్షలకు పైగా ఉపాధ్యాయుల భవిష్యత్తు దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని తపాస్ రాష్ట్ర అధ్యక్షులు వోడ్నాల రాజశేఖర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెల్కలపల్లి పెంటయ్య రాష్ట్ర అదనపు కార్యదర్శి వీరమల్ల వెంకట రమణ రావు, మీడియా ప్రతినిధులు చిట్టిమల్లి శివకుమార్, కొమిరెల్లి భాస్కర్ రెడ్డి తదితరులు విజ్ఞప్తి చేశారు.

## సిమ్స్ మెడికల్ కాలేజీకి పార్థివ దేహం దానం..!



**అభినందించిన సిమ్స్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ నరేందర్**

**సహకారం అందించిన సదాశయ ఫౌండేషన్ ప్రచార కార్యదర్శి వాసు**

అక్షరవేదం/గోదావరిఖని: ఫిబ్రవరి24

పెద్దపల్లి జిల్లా గుర్రాంపల్లి గ్రామానికి చెందిన ఒడ్నాల చంద్రయ్య (72) అనే వృద్ధుడు అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఈనెల 21న పెద్దపెల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందారు. ఆయన పార్థివ దేహాన్ని దహనం చేయకుండా గ్రామ పెద్దలు స్ఫూర్తిదాయకమైన నిర్ణయాన్ని తీసుకున్నారు. గ్రామ సర్పంచ్ తొగరి సంపత్, మాజీ సర్పంచ్ జక్కుల రాజేశం ఆధ్వర్యంలో పార్థివదేహాన్ని రామగుండం మెడికల్ కాలేజీకి దానం చేయడానికి ముందుకు వచ్చారు. మృతి చెందిన చంద్రయ్యకు కుటుంబ సభ్యులు, బంధువులు ఎవరూ లేకపోవడంతో, వారితో సన్నిహితంగా ఉన్న సర్పంచ్ తొగరి సంపత్, మాజీ సర్పంచ్ జక్కుల రాజేశం ఈ నిర్ణయం తీసుకోవడానికి అంగీకారం తెలిపారు. ముందుగా మృతదేహాన్ని గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురిలో భద్రపరిచారు. పోలీస్ స్టేషన్ నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ తో పాటు అవసరమైన అన్ని ధ్రువీకరణ పత్రాలు సేకరించి మంగళవారం రామగుండం మెడికల్ కాలేజీలోని అనాటమీ డిపార్ట్మెంట్ కు సమర్పించారు. అనంతరం సిమ్స్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ నరేందర్ ద్వారా పార్థివదేహాన్ని అనాటమీ డిపార్ట్మెంట్ హెచ్ఓడీ శశికాంత్ కు సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రచార కార్యదర్శి వాసు ఆధ్వర్యంలో అప్పగించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. చంద్రయ్య పార్థివ దేహాన్ని కాల్చకుండా, పూడ్చకుండా వైద్య విద్యార్థుల పరిశోధన కోసం దానం చేయడానికి తీసుకున్న నిర్ణయం స్ఫూర్తిదాయకమన్నారు. గ్రామ పెద్దలే జోక్యం చేసుకొని ముదుకు రావడం గొప్ప విషయమని అన్నారు. పార్థివ దేహాన్ని దానం చేయడానికి, సదాశయ ఫౌండేషన్ ప్రచార కార్యదర్శి వాసు కూడా సహకారాన్ని అందించడం అభినందనీయమని కొనియాడారు. ప్రతి ఒక్కరు మరణానంతరం విలువైన పార్థివదేహాన్ని మెడికల్ కాలేజీలకు దానం చేయాలని ప్రిన్సిపాల్ పిలుపునిచ్చారు. గొప్ప నిర్ణయాన్ని తీసుకున్న



ఓద్నాల చంద్రయ్య(ఫైల్ ఫోటో)

గ్రామ పెద్దలను జిజిహెచ్ ఆస్పత్రి సూపరింటెండెంట్ దయాల్ సింగ్, మెడికల్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ లావణ్య, డిప్యూటీ సూపరింటెండెంట్ అరుణ, ఆర్ఎంఓలు కృపాబాయి, దండే రాజు, రేణుక, అనాటమీ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ కల్పన తదితరులు అభినందించారు. గ్రామ పెద్దలను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, కార్యదర్శి లింగమూర్తి, గౌరవ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, ప్రతినిధులు భీష్మాచారి, వాసు తదితరులు అభినందించారు. పార్థివ దేహాన్ని దానం చేయడానికి సహకారాన్ని అందించిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరామారావు, సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రచార కార్యదర్శి వాసు తోపాటు మెడికల్ కాలేజీ, జీజీహెచ్ ఆస్పత్రి అధికారులు, సిబ్బందికి, పోలీస్ అధికారులకు, గ్రామ సర్పంచ్ తొగరి సంపత్, మాజీ సర్పంచ్

## కుమ్మెర జాతర ఘటనను ఖండించిన జనసేన పార్టీ

అక్షరవేదం/గోదావరిఖని: ఫిబ్రవరి 24

నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర జాతరలో జరిగిన అమానుష ఘటనను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని జనసేన పార్టీ రామగుండం నియోజకవర్గం నాయకులు మార్క ఆశ్రిత్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం గోదావరిఖని చౌరస్తా లో నిరసన తెలిపారు. మార్క ఆశ్రిత్ గౌడ్ మాట్లాడుతూ.. కుమ్మెర మల్లన్న స్వామి జాతరలో రజక సోదరులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కుమ్మెర మల్లన్న స్వామి జాతరలో రజక సోదరులపై జరిగిన దాడి తెలంగాణ సమాజాన్ని తీవ్రంగా కలిచివేసిందన్నారు. ఆ దాడిలో రెండు నెలల పసికందు ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరమన్నారు. ఈ అమానుష ఘటన బీసీ సమాజం పైనే జరిగినట్లు భావిస్తున్నామన్నారు. జనసేన పార్టీ ఆ కుటుంబానికి అండగా ఉంటుందన్నారు. దేవుడి దర్శనానికి వెళ్లిన వారిని కులం పేరుతో అవమానించడం, దాడి చేయడం దారుణమన్నారు. ఇలాంటి ఘటనకు బాధ్యులైన వారు, వారికి వత్తాసు పలుకుతున్న అధికారులు, ప్రజాప్రతినిధులపై ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకోవాలన్నారు.దాడికి పాల్పడిన వారిని వెంటనే




ఆరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం మెతక వైఖరిని వీడనాడాలన్నారు. బాధితులకు జనసేన పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అడ్ హాక్ కమిటీ సభ్యులు మంథని శ్రావణ్, వీర మహిళ కానుగంటి మంగ, ఝాన్సీ రామగుండం నియోజవర్గ నాయకులు ఏముర్ల రంజిత్, గోలి మహేందర్, మోతె రవికాంత్, బిన్ను , విక్కి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



అక్షర వేదం/ వనపర్తి:

వనపర్తి పట్టణం 29 వ వార్డుకు చెందిన ఆర్ టి సి రిటైర్డ్ ఉద్యోగి ప్రహాల్లాద్ గౌడ్ మంగళవారం అనారోగ్య కారణంతో తుది శ్వాస విడిచారు. ఇట్టి విషయం తెలిసిన వెంటనే వారి నివాసానికి వెళ్లి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో వాకిటి శ్రీధర్, కౌన్సిలర్ భారతి ప్రేమ్ నాథ్ రెడ్డి, చిట్యాల రాము శ్యాం సుందర్, తదితరులు పాల్గొన్నారు.

## వివాహా వేడుకలకు హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



అక్షర వేదం/ వనపర్తి:

వనపర్తి మండలం మెంటెంపల్లి గ్రామానికి చెందిన మంద బుడ్డన్న, శేషమ్మల కుమార్తె శైలజల వివాహ వేడుకల సందర్భంగా ప్రతానానికి హాజరై నూతన వధువుకి అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వనపర్తి పట్టణం 24వ వార్డుకి చెందిన బాధగౌని రఘువర్ధన్ గౌడ్, రాణిల కుమార్తె బాదగౌనీ జోష్న గౌడ్ ల ప్రధానానికి హాజరైన నూతన వధువుని అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలోవాకిటి శ్రీధర్, మండల పార్టీ అధ్యక్షులుకె మాణిక్యం గణేష్, కౌన్సిలర్స్ శిరీష రమేష్ గౌడ్, భారతి ప్రేమ్ నాథ్ రెడ్డి, చిట్యాల రాము తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ స్టేట్ టోర్నమెంట్లో రామగుండం విద్యార్థుల హవా..!



అక్షరవేదం/గోదావరిఖని: ఫిబ్రవరి24

హైదరాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియంలో ఈనెల 22, 23 తేదీలలో సీఎం కప్ కరాటే స్టేట్ టోర్నమెంట్ లో రామగుండానికి చెందిన జపాన్ షిటోరియో కరాటే స్కూల్, విద్యార్థులు ప్రత్యేకమైన ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు. ఈ టోర్నమెంట్ లో 33జిల్లాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనగా అండర్ 14 -15సంవత్సరాల విభాగంలో 47 కెజీల విభాగంలో ఎం ముక్తిశ్రీ వెండి పతకం, 54కెజీల విభాగంలో పి సహస్ర కాంస్య పతకం సాధించారు. పతకాలు సాధించిన విద్యార్థిని, విద్యార్థులను మంగళవారం కోచ్ కరాటే శ్రీనివాస్ ను పెద్దపల్లి జిల్లా డివైఎస్ఓ సురేష్, తెలంగాణ పేట ప్రెసిడెంట్ కొమురోజు శ్రీనివాస్, తెలంగాణ పేట వైస్ ప్రెసిడెంట్ శోభారాణి, పెద్దపల్లి జిల్లా పేట ప్రెసిడెంట్ ఎం సురేందర్, పెద్దపల్లి జిల్లా పేట సెక్రెటరీ రమేష్, తెలంగాణ జపాన్ షిటోరియో కరాటే స్కూల్ ప్రెసిడెంట్ తగరపు శంకర్, తెలంగాణ జపాన్ షిటోరియో కరాటే స్కూల్ సెక్రటరీ ఎం రమేష్ , తెలంగాణ జపాన్ షిటోరియో కరాటే స్కూల్ ట్రెజరర్ కొయ్యడ శ్రీనివాస్ యాదవ్, సీనియర్ ఇన్స్ట్రక్టర్స్ ఎస్ శ్రీనివాస్, శ్రావణ్ కుమార్ పటేల్, నిదిష్ కుమార్, రోహిత్ కుమార్, సంజన, అభిజ్ఞ, షైనీ, శుభ శ్రీ, హేమలత మహజి, స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రెటరీ గణేష్ రాజ్, స్పందన క్లబ్ సెక్రటరీ, డాక్టర్ నరేంద్ర సోనీ, జిపిటి స్వామి, చిరంజీవి ఆదిత్య, వంశీకృష్ణ, తల్లిదండ్రులు ప్రత్యేకంగా అభినందించారు.

## వేలాల గ్రామంలో విద్యుత్ దీపాల ఏర్పాటు

అక్షర వేదం, జైపూర్, ఫిబ్రవరి 24

మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని వేలాల గ్రామపంచాయతీ పరిధిలో మంగళవారం రోజున వేలాల గ్రామ సర్పంచ్ దేగ స్వప్న బినగేష్ ఆధ్వర్యంలో బంజరు దొడ్డి వద్ద నూతనంగా విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వేలాల సర్పంచ్ దేగ స్వప్న, నగేష్ మాట్లాడుతూ హెల్పింగ్ హాండ్స్ వేలాల యూత్ పర్యవేక్షణలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసినట్టు గ్రామంలోని సమస్యలను పరిష్కరించడానికి ఎల్లప్పుడూ ముందుంటామని వేలాల గ్రామ సర్పంచ్ దేగ స్వప్న నగేష్ తెలిపారు.



## ఆర్ యు పి పి క్యాలండర్ రాష్ట్ర అధ్యక్షులు ఎం డి అబ్దుల్లా చే ఆవిష్కరణ



(అక్షర వేదం ప్రతినిధి,ఎలుకతుర్తి)
రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు హనుమకొండ జిల్లా నూతన క్యాలెండర్ను నేడు బావు పేట స్కూల్ కాంప్లెక్స్ ఆవరణలో రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు ఎండి అబ్దుల్లా , పాఠశాల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు మనోహర్ నాయక్, రాష్ట్ర కోశాధికారి ఎన్ బిక్షపతి, హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఎస్ ఎఫ్ ఎఫ్ అలీ, తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రతాపగిరి శ్రీనివాసు, ఆర్పీ మాదాసు విజయ్ కుమార్, వేణుగోపాల్ రావు సతీష్ రావు, అతవూర్,ఇందిర, సుజాత, లావణ్య,హిందీ కాంప్లెక్స్ సమావేశం సందర్భంగా స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులు అందరి సమక్షంలో సమావేశానంతరం ఆవిష్కరించారు.

## ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దడమే లక్ష్యం

**బండలింగాపూర్ సర్పంచ్ కలగందుల లక్ష్మీ సంజీవ్**



అక్షర వేదం/కోరుట్ల ఫిబ్రవరి 24:
ఆదర్శ గ్రామంగా తీర్చిదిడమే లక్ష్యంగా పనిచేయడమే ఉద్దేశం అని బండ లింగాపూర్ సర్పంచ్ కలగందుల లక్ష్మీ సంజీవ్ అన్నారు. సర్పంచ్ కలగందుల లక్ష్మీ సంజీవ్ మాట్లాడుతూ మంగళవారం రోజు గ్రామంలోని రోడ్లకు ఇరువైపున ఉన్న చెత్తాచెదారాన్ని క్లీన్ చేయించ డం జరిగిందని అన్నారు. గ్రామం లో పరిశుభ్రమైన వాతావరణంలో ఉంచడానికి మా శక్తికి మించి పని చేస్తామని తెలిపారు. గ్రామస్తుల ఆరోగ్యం గ్రామాభివృద్ధికి భాట అ ని అన్నారు ఈ కార్యక్రమంలో వా ర్డు సభ్యులు భావు రవి,పాశం గ ట్టయ్య, బాలకిషన్, బాసపు పెద్దరె డ్డి తదితరులు పాల్గొన్నారు

## జనజీవన స్రవంతిలోకి 'దేవ్ జీ' రావడం సంతోషదాయకం

**నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రఘు**



అక్షర వేదం/కోరుట్ల ఫిబ్రవరి 24:
కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఆధ్వర్యంలో చేపట్టిన ఆపరేషన్ క గార్ లో భాగంగా మావోయిస్టు పా ర్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి దేవ్ జీ (తిప్పిరి తిరుపతి) అడవి బాటను వదిలి జనజీవన స్రవంతిలోకి కలిసిపోవడానికి ముందుకు రావడం సంతోషదాయకమని నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ర ఘు పేర్కొన్నారు.మావోయిస్టు అ గ్రనేత లొంగుబాటును స్వాగతి స్తూ, కేంద్ర హోంశాఖ మంత్రి అమి త్ షా ముందు చూపును అభినం దిస్తూ మంగళవారం నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ర ఘు హర్షం వ్యక్తం చేశారు.2019 నుంచి మావోయిస్టు పార్టీని కట్టడి చేయడానికి కేంద్ర ప్రభుత్వం పని చేస్తుండగా ప్రస్తుతం చివరి దశకు చేరుకొని అగ్రనేతలను జనజీవన స్రవంతిలోకి కలిసేందుకు కృషి చే సిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వా నికి, కేంద్రమంత్రి అమిత్ షా కి ప్ర త్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

## కోరుట్ల మున్సిపల్ చైర్మన్ కు సన్మానం




అక్షర వేదం/కోరుట్ల ఫిబ్రవరి 24:
నూతనంగా ఎన్నికైన కోరుట్ల ము న్సిపల్ చైర్మన్ తిరుమల గంగాధ ర్ వసంత, వైస్ చైర్మన్ షహీద్ ని కోరుట్ల కొరుట్ల టైల్స్ మేషన్స్ అ సోసియేషన్ వారు పుష్పగుచం ఇ చ్చి మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానం చేశారు.ఈ కా ర్యక్రమంలో టైల్స్ యూనియన్ అ ధ్యక్షులు సానంగుల రవి,రైటర్ కొం త సాయికుమార్ , క్యాషియర్ గుగ్గిళ్ల ప్రకేష్, కొంకా రాజేష్ సంఘ సభ్యులు కలిసి టైల్స్ యూనియా న్ యొక్క పోస్టర్ ను విడుదల చేయడం జరిగింది

# ఉద్యోగ,ఉపాధి అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలి

**- మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి**
**- మెట్ పల్లిలో యువతకు ఉద్యోగ నియామక పత్రాల అందజేత**



అక్షర వేదం/కోరుట్ల ఫిబ్రవరి 24:
ఐక్యూ మైండ్స్ ఎడ్యుకేషనల్ సొసై టీ ఆధ్వర్యంలో అందిస్తున్న ఉద్యో గ ఉపాధి అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని మె ట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలార పు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకారి నవీన్ కుమార్ అన్నారు. మెట్ ప ల్లి ఐక్యూ మైండ్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఈనెల 22న మెట్ పల్లిలో చేపట్టిన ఓపెన్ ఉ ద్యోగ మేళకు హాజరై ప్రతిభ కన బరిచి ఉద్యోగాలు సాధించిన ప లువురు యువతకు మంగళవారం నియామక పత్రాల అందజేత కా ర్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కా ర్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మై లారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓం కారి నవీన్ కుమార్ హాజరయ్యా రు. ఈ సందర్భంగా యువతకు ని యామక పత్రాలను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమా వేశంలో వారు మాట్లాడారు. ప్రస్తు త ఆధునిక యుగంలో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను క ల్పించడానికి మెట్ పల్లి ఐక్యూ మైండ్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్య వస్థాపకులు ఎండీ యాసీన్, ఎండీ బిస్మిల్లా ముందుకు రావడం అభి నందనీయం అన్నారు. భవిష్య త్తులో మరింత మంది యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను క ల్పించాలని సూచించారు. కాగా ఇ టీవల జరిగిన మున్సిపల్ ఎన్ని కల్లో మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ గా మైలారపు లింబాద్రి, వైస్ చైర్మ న్ గా ఓంకారి నవీన్ కుమార్ లు విజయం సాధించగా మెట్ పల్లి ఐ క్యూ మైండ్స్ ఎడ్యుకేషనల్ సొసై టీ వ్యవస్థాపకులు ఎండీ యాసీన్, ఎండీ బిస్మిల్లా ఘనంగా సన్మానిం చారు.శాలువాలతో సత్కరించా రు. అదేవిధంగా యువతకు ఉ ద్యోగ ఉపాధి కల్పనకు కృషి చేస్తు న్న సందర్భంగా యాసిన్, బిస్మిల్లా లను మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి సన్మానించా రు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి ఐక్యూ మైండ్స్ ఎడ్యుకేషనల్ సొ సైటీ వ్యవస్థాపకులు ఎండీ యాసీ న్, ఎండీ బిస్మిల్లా, అధ్యాపకులు పులిమామిడి ప్రవీణ్ కుమార్ (ఎంఏ ఇంగ్లీష్), నాయకులు మైలా రపు రాంబాబు, కోట కిరణ్ కుమా ర్ (ప్రముఖ సామాజిక సేవకులు), సిబ్బంది డీ. మనోహర్, బీ. రాజేం దర్, బీ. అఖిల, ఎం వేణు, బీ. మాధవి, పలువురు యువత పా ల్గొన్నారు.

# ప్రజలకు పోలీసులు భరోసాగా ఉండాలి: సీపీ




**పెండింగ్ కేసులపై త్వరితగతిన వేగవంతమైన విచారణకు ఆదేశాలు సాంకేతిక ఆధారాలతో నేరాల నియంత్రణకు ప్రణాళికాబద్ధ చర్యలు తీసుకోవాలి: పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



అక్షరవేదం/గోదావరిఖని: ఫిబ్రవరి24
నెలవారీ నేరసమీక్ష సమావేశంలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మంగళవారం పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌ల పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో పోలీస్ స్టేషన్, డివిజన్, జోన్ వారీగా పెండింగ్ కేసుల స్థితిగతులు, నేరస్థుల అరెస్టులు, దర్యాప్తు పురోగతి, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్ షీట్ల దాఖలుపై పోలీస్ కమిషనర్ సమీక్షించారు. ముఖ్యంగా గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, గతంలో జరిగిన లోపాలు భవిష్యత్తులో కేసుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, దర్యాప్తు నాణ్యతను మెరుగుపరచడంతో పాటు కేసుల పరిష్కార శాతాన్ని పెంచాలని సూచించారు. పాత మరియు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి కేసును పారదర్శకంగా, వేగంగా పూర్తి చేసి బాధితులకు న్యాయం అందించాలని సూచించారు. మహిళలపై నేరాలకు సంబంధించిన కేసుల్లో సాక్ష్యాధారాలను బలంగా కోర్టులో సమర్పించి, నిందితులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్,పెద్దపల్లి ఏసీపీ జి.కృష్ణ, బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్,జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, సైబర్ క్రైమ్ ఏసీపీ వెంకటరంగారెడ్డి మరియు కమిషనరేట్ పరిధిలోని సీఐలు, ఇన్‌స్పెక్టర్లు, వివిధ విభాగాల అధికారులు, ఎస్సైలు పాల్గొన్నారు.

# మెట్ పల్లి 3 వ వార్డు నీటి సమస్యను తీర్చాలని వినతి పత్రం అందజేత



అక్షర వేదం/కోరుట్ల ఫిబ్రవరి 24:
మెట్ పల్లి పట్టణంలోని 3వ వార్డు ప్రధాన సమస్య అయిన నీటి కొర త కొరకు 03 బోర్లు వేయించుటకై తగిన నిధులు కేటాయించి మంజూరు చేయగలారని మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం అంద జేసిన వార్డు ప్రజలు. వార్డ్ లోని ప్రధాన డ్రైనెజ్ సమస్య ప్యాట బా బయ్య ఇంటినుండి మొదలుకోని బర్ల సాయన్న ఇంటి వరకు గల డ్రైనేజీ , మరియు బర్ల రాజయ్య ఇంటి నుండి మెదలుకోని బర్ల దేవ రాజు ఇంటి వకు డ్రైనేజి మంజూ రు చేయగలరని కోరడం జరిగింది.
03- బోర్లకు గల ప్రదేశాలు
బేదుగం బాబు ఇంటి వద్ద
2) లక్ష్మి నరసింహం స్వామి గుడి వద్ద,
3) పోచమ్మ గుడి వద్ద.
పైన పేర్కొన్న సమస్యలు తగిన ని ధులు కేటాయించి 3 వ వార్డు ప్రా ధాన సమస్యలు పరిష్కరించగల రని వార్డు ప్రజలుకోరారు.ఈ కార్య క్రమంలో బర్ల సూరి,బర్ల ప్రశాంత్, బర్ల అర్జున్,ఎర్ర మనిదీప్,తరి అక్ష య్,చెర్లపెల్లి పృథ్వి అంతడ్పుల రాము,పత్రి విజయ్ వై ఎం ఎస్ యూత్ సభ్యులు తదితరులు పా ల్గొనడం జరిగింది.

# మహాదేవపూర్ మండల కేంద్రంలో దుద్దిల్ల శ్రీను బాబు ఘనంగా జన్మదిన వేడుకలు.

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కట్కం అశోక్.**



**అక్షర వేదం/మహదేవపూర్, ఫిబ్రవరి 24:** తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు జన్మదినాన్ని పురస్కరించుకొని మహాదేవపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్కశ్రీ అశోక్ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో సేవా కార్యక్రమాలు నిర్వహించి శ్రీను బాబు జన్మదినంను ప్రత్యేకంగా జరుపుకున్నారు. జన్మదిన వేడుకలను సేవా దినోత్సవంగా నిర్వహిస్తూ ప్రజలకు ఉపయోగపడే పలు కార్యక్రమాలు చేపట్టడం విశేషంగా నిలిచింది.
ఈ సందర్భంగా శ్రీపాద చౌరస్తా వద్ద నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో ఘనంగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు బ్రేడ్ పండ్లు పంపిణీ చేసి మానవతా సేవను చాటారు.
తదుపరి శ్రీపాద చౌరస్తాలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని భోజనం చేశారు. అలాగే పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు విద్యా ప్రోత్సాహంగా ప్యాడ్స్ మరియు పెన్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, దుద్దిల్ల శ్రీను బాబు ప్రజలతో మమేకమై సేవా కార్యక్రమాలకు ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తూ ప్రజానాయకుడిగా గుర్తింపు పొందారని కొనియాడారు. సమాజానికి సేవ చేయడమే ఆయనకు నిజమైన జన్మదిన వేడుక అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్బర్ ఖాన్ ,సర్పంచ్ హాషీనా భాను , మాజీ ఎంపీపీ రాణి బాయి ,మాజీ జడ్పీటీసీ చల్ల తిరుపతి రెడ్డి ,రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు విలాస్ రావు ,సర్పంచ్ లు చల్ల సమ్మిరెడ్డి , పల్లె రాజయ్య , ఆకుల రాజయ్య , మోతే నీలరాణి సాంబయ్య ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వామన్ రావు ,ఎస్ సి సెల్ మండల అధ్యక్షులు లేతకారి రాజబాపు ,కోట సమ్మయ్య ,బుర్రి శివరాజ్ , ఓబీసీ మండల అధ్యక్షులు పొలు మొండయ్య ,మాజీ ఎంపీటీసీ సుధాకర్ ,గుడాల శ్రీనివాస్ ,చేకూర్తి శెంకర్ ,మోతే సమ్మయ్య ,వార్డు సభ్యులు అశ్రర్ ఖురేషి ,మహ్మద్ , నాయుమోదిన్ , రాజమౌలి , స్వామి,పుసలా హరీష్ , పొటు వంశీ ,ఉపసర్పంచ్ లు సదానంద చారి ,తుంగల శ్రీజ సరేష్ ,పలిమెల కాంగ్రెస్ పార్టీ నాయకులు జవ్వాజి తిరుపతి ,మహిళ నాయకురాలు పద్మ రెడ్డి ,తడకల జగదీశ్ , చెక్రి , రాఘవేంద్ర , సంతోష్ , అయిత తిరుపతి రెడ్డి,ఎన్ఎస్ యు ఐ రంజిత్ రెడ్డి , పోత రామకృష్ణ , ఈర్షద్ ,దోమల రాజేష్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు, దుద్దిల్ల అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థులకు రావుల శుభాకాంక్షలు

**- ఒత్తిడి లేకుండా పరీక్షలు రాసి విజయం సాధించాలి రావుల చంద్రశేఖర్ రెడ్డి**



**అక్షర వేదం: వనపర్తి:** బుధవారం ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నేపథ్యంలో మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి విద్యార్థులకు తన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులు ఎంతో కీలకమైన ఈ దశలో ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు హాజరుకావాలని ఆయన ఆకాంక్షించారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఎటువంటి మానసిక ఒత్తిడికి లోనుకావద్దని రావుల సూచించారు. ప్రశాంతమైన చిత్తంతో పరీక్షలు రాసి మంచి విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నాను. మీ శ్రమకు తగ్గ ఫలితం ఖచ్చితంగా లభిస్తుంది అని ఆయన విద్యార్థుల్లో భరోసా నింపారు. ముఖ్యంగా విద్యార్థిని, విద్యార్థులందరూ క్రమశిక్షణతో ఏకాగ్రతతో పరీక్షలు రాసి ఉత్తమ మార్కులతో ఉత్తీర్ణులు కావాలని ఆయన ఆశీర్వదించారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, వారికి కావాల్సిన ప్రశాంత వాతావరణాన్ని కల్పించడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తోడ్పడాలని రావుల చంద్రశేఖర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# కె.వి.ఆర్ కలిసి సంఘీభావం తెలిపిన కందుల



**అక్షరవేదం/గోదావరిఖని: ఫిబ్రవరి24** కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి ని మంగళవారం బీజేపీ రామగుండం ఇంచార్జి కందుల సంధ్యారాణి మర్యాదపూర్వకంగా కలిసి సంఘీభావం తెలిపారు. రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిణామాలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగం చేసి ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలపై ఒత్తిడి తీసుకురావడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలు సహజమని, అయితే అధికార గుండాయిజం ద్వారా ప్రతిపక్ష స్వరాన్ని అణచివేయాలని ప్రయత్నించడం తగదని అన్నారు. బీజేపీ కార్యకర్తలు ఇప్పటివరకు సంయమనం పాటిస్తూ ఉన్నారని, కానీ వారిని ఉద్దేశపూర్వకంగా రెచ్చగొట్టే చర్యలు కొనసాగితే పరిస్థితులు తీవ్రమవుతాయని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇటువంటి ఘటనలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం బీజేపీ చట్టబద్ధమైన మార్గాల్లో పోరాటాన్ని కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కందుల పోచం, మండల అధ్యక్షులు బోడకుంట సుభాష్, గుండబోయిన భూమయ్య, బూడిద హర్ష, శిలరపు కల్యాణ్, జక్కని బాల కిషన్, తదితరులు ఉన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వ్యక్తికి 3రోజుల జైలు శిక్ష




**అక్షరవేదం గోదావరిఖని: ఫిబ్రవరి24** రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి. రాజేశ్వరరావు ఆధ్వర్యంలో డ్రంక్ఉడ్రైవ్ లో దొరికిన 9మందిని, సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ గోదావరిఖని వెంకటేష్ దుర్వ ముందు హాజరుపరుచగా మంగళవారం 8మందికి 16వేల రూపాయల జరిమానా విధించారు. ఒక వ్యక్తి రెండవసారి పట్టుబడగా అతనికి 3రోజుల జైలు శిక్ష విధించారు. వీరిని కరీంనగర్ జిల్లా జైలుకు తరలించడం జరిగిందని రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు తెలిపారు.

# ఇంటర్మీడియట్ పరీక్షల కేంద్రల వద్ద 144 సెక్షన్

**- చెన్నూరు పట్టణ సి ఐ బన్సీలాల్**




**అక్షర వేదం, చెన్నూరు, ఫిబ్రవరి 24** మంచిర్యాల జిల్లా చెన్నూర్ పట్టణంలో జరుగబోయే ఇంటర్మీడియట్ పరీక్షల కేంద్రల వద్ద 163 బి ఎన్ స్ స్ (144 సెక్షన్ ) అమలులో ఉంటుంది. కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. పరీక్ష కేంద్రం నుండి 200 మీటర్ల దూరంలో గల జిరాక్స్ షాప్స్ ఎగ్జామ్ పూర్తి అయ్యేవరకు తెరవరాదు. మొబైల్ ఫోన్స్ కానీ, ఎలక్ట్రానిక్ పరికరాలు గాని ఎగ్జామ్ సెంటర్ లోకి అనుమతించబడవు. ఎగ్జామ్స్ వ్రాసే ఇంటర్మీడియట్ విద్యార్థులు 30 నిముషాల ముందుగానే సెంటర్ కు చేరుకోవాలి. ఎగ్జామ్ సెంటర్ పరిసర ప్రాంతాలలో ఎవరుకూడా ఉండరాదు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ పెట్రోలింగ్ కూడా ఏర్పాటు చేయడం జరుగుతుంది ఇట్టి నిబంధనలను ఎవరైనా ఉల్లంగించిన యెడల వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొనబడును. చెన్నూర్ టౌన్ పోలీస్.

# ఇందిరమ్మ గృహాలను గురుకుల పాఠశాలను పరిశీలిన

**- జైపూర్ మండలం ఎంపీడీవో జి సత్యనారాయణ**



**అక్షర వేదం, జైపూర్, ఫిబ్రవరి 24** మంచిర్యాల జిల్లా జైపూర్ మండల్ ఎంపీడీఓ జి.సత్యనారాయణ ఇందారం గ్రామపంచాయతీలో లో ప్రగతి లో ఉన్న ఇందిరమ్మ ఇండ్లు పరిశీలించి త్వరగా ఇండ్ల నిర్మాణం పూర్తి చేయాలని లబ్దిదారులకు సూచించారు. తర్వాత ఎంపీపీస్, అంగన్వాడీ కేంద్రాన్ని విజిట్ చేసి స్టాక్ రిజిస్టర్ పరిశీలించి టీచర్స్ కు సూచనలు ఇవ్వడం జరిగింది. తర్వాత ఏ ఐ ద్వారా విద్య భోదన పరికరాలు పరిశీలించి బోధన విధానాన్ని పరిశీలించడం జరిగింది. తర్వాత శానిటేషన్, వాటర్ సప్లై పరిశీలించి ఎంపీ డబ్ల్యూ వర్కర్స్ కు సూచనలు ఇవ్వడం జరిగింది. తరువాత జైపూర్ మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో డార్మెంటులోని మరుగుదొడ్లు బాత్రూంలను మరమ్మత్తులను పరిశీలించిన జైపూర్ ఎంపిడిఓ జి సత్యనారాయణ ఈ కార్యక్రమంలో ఏపీ ఓ,స్కూల్ హెచ్ ఎం, ఎస్ ఏ , ఎంపీ డబ్ల్యూ వర్కర్స్ పాల్గొన్నారు.

# సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కొండగొర్ల బాపు ఆధ్వర్యంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు జన్మదిన వేడుకలు



**అక్షర వేదం/మహాముత్తారం ,ఫిబ్రవరి24 :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మహాముత్తారం సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు కొండగొర్ల బాపు ఆధ్వర్యంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబు జన్మదిన వేడుకలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలో శిక్షణ తీసుకుంటున్న సర్పంచుల అందరి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల ఉపాధ్యక్షులు గోస్కుల సత్యం, మండల ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ సమ్మయ్య, కార్యదర్శి రాజు నాయక్, సర్పంచులు అట్టెం రమేష్, కొడిప రాజు, పులిసె సుమలత, సగులం సుగుణ, భూక్య తిరుపతమ్మ, చీపురు రాజు, ఎన్నం సునీత, నాయకులు సగులం నరసింహ, చీపురు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# యమన్ పల్లి సర్పంచ్ ఆధ్వర్యంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు ఘనంగా జన్మదిన వేడుకలు



**అక్షర వేదం/మహాముత్తారం, ఫిబ్రవరి 24:** తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు జన్మదిన పురస్కరించుకొని మహాముత్తారం మండలంలో ని యమన్ పల్లి లో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచి అటెం రమేష్, మాజీ కో ఆప్షన్ నెంబర్ నజీర్ ఖాన్ , యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ బౌతు రాజేందర్లు మాట్లాడుతూ ఆయన చేసిన సేవా కార్యక్రమా లను కొనియాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహాముత్తారం మండల యూత్ కాంగ్రెస్ నాయకులు గావిడి నరేష్, గౌరవేణి రమేష్, హట్కర్ రాకేష్, మేడిపల్లి సాంబరాజు తదితరులు పాల్గొనడం జరిగింది.

# పోలారంలో దుద్దిల్ల శ్రీనుబాబు జన్మదిన వేడుకలు




**అక్షర వేదం/మహాముత్తారం ,ఫిబ్రవరి24 :** మహాముత్తారం మండలం పోలారం గ్రామంలో రాష్ట్ర టీపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు మంద జనార్ధన్ ఘనంగా నిర్వహించారు. కేకు కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు.

## మంథని పట్టణంలోని గాంధీ చౌక్ లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుదిల్ల శ్రీను బాబు జన్మదిన వేడుకలు







**అక్షర వేదం/మంథని,ఫిబ్రవరి 24:** మంథని పట్టణంలోని గాంధీ చౌక్ లో టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుదిల్ల శ్రీను బాబు జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం రోజున ఘనంగా నిర్వహించడం జరిగింది.శీను బాబు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ దుద్దిల్ల కుటుంబం ప్రజాసేవే పరమావధిగా ముందుకు వెళ్తూ రానున్న రోజుల్లో ఇంకేంతో ప్రజా రంజకమైన పాలన అందించాలని కోరుకుంటూ ఆ భగవంతుడు వారికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని దేవుడుని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ మాజీ చైర్పర్సన్ పెద్ది రమా,సురేష్ రెడ్డి,మాజీ వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య,ఐదో వార్డు కూచిరాజుపల్లి మాజీ కౌన్సిలర్ నక్క నాగేంద్ర,శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కామణి రమేష్,మిట్టపల్లి కిషోర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు,లోడీ స్వచ్ఛంద సామాజిక సేవా సంస్థ ప్రెసిడెంట్ మాదేశి పద్మ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబటి సత్తయ్య యూత్ కాంగ్రెస్ నాయకులు పెంటరి రాజు,మారుతి గౌడ్,అంబటి సాయి కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు బండారి ప్రసాద్,మైనార్టీ నాయకులు అలీమ్ తదితరులు పాల్గొన్నారు..

## సర్ సివి రామన్ ఎక్స్ లెన్స్ అవార్డు-26కు ప్రొ.డి.కరుణాసాగర్ ఎంపిక



**హైదరాబాద్, ఫిబ్రవరి 24 (అక్షర వేదం) :** గత 35 ఏళ్లుగా భౌతిక శాస్త్రంలో సీనియర్ ప్రొఫెసర్ గా నిరంతరం ఎనలేని సేవలు చేస్తున్న ప్రొఫె సర్ డి.కరుణాసాగర్ ఈ ఏడాది రాష్ట్రం నుండి ఒక్కరికి ఇచ్చే అవార్డు 'సర్ సివి రామన్ ఎక్స్ లెన్స్ అవార్డు-2026'కు ఎంపిక చేసినట్టు తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్(టీసీసీ) రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవార్డును ఈనెల 28న యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ సైఫాబాద్ లో జరిగే కార్యక్రమంలో ప్రధానం చేస్తామని తెలిపారు. ప్రొ.డి.కరుణాసాగర్ ఓయూ భౌతిక శాస్త్రం హెచ్ఓడి, సిఎఫ్ఆర్డి డైరెక్టర్ గా, ఓయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ గా, డీన్ ఫ్యాకల్టీగా, బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఇన్ ఫిజిక్స్, ఎలక్ట్రానిక్స్ గా కొనసాగుతున్నారని తెలిపారు. 35 ఏళ్లుగా భౌతిక శాస్త్రంలో ఓయూలో ఎనలేని కృషి చేస్తూ ఎన్నో సంస్థలచే పురస్కారాలు అందుకున్నట్లు చెప్పరు. కరుణాసాగర్ ఆధ్వర్యంలో భౌతిక శాస్త్రంలో 18 మంది విద్యార్థులు పిహెచ్.డి పట్టా పొందారని, 50కి పైగా పరిశోధనా పత్రాలను ప్రచురించాని తెలిపారు. పిహెచ్.డి, పరిశోధన విద్యార్థులు భౌతిక శాస్త్రంలో ప్రొ.కరుణ సాగర్ ను ఆదర్శంగా తీసుకొని విదేశాలలో స్థిరపడి భౌతిక శాస్త్రం, ఎలక్ట్రానిక్ రంగాలలో దేశానికి, తెలంగాణ రాష్ట్రానికి పేరు ప్రతిష్టలు తేవాలని కృషి చేస్తున్నారని తెలిపారు.

# మంథని పట్టణంలోని అయ్యప్ప ఆలయ ప్రాంగణంలో ప్రారంభమైన గరికపాటి ప్రవచనం






**అక్షర వేదం/మంథని,ఫిబ్రవరి 24:** మంగళవారం నుండి మొదలు మూడు రోజుల పాటు 24,25,26 తేదీలలో మహా సహస్రావధాని పద్మశ్రీ డాక్టర్ గరికిపాటి నరసింహా రావు ప్రవచనం మంగళవారం రోజున ఘనంగా ప్రారంభమైంది.మూడు రోజులపాటు సాయంత్రం ఆరు గంటల నుండి ఎనిమిది గంటల వరకు మంథని పట్టణంలోని మణికంఠ కళా ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.ఈ కార్యక్రమానికి భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అయ్యప్ప ఆలయ కమిటీ చైర్మన్,మంథని మున్సిపాలిటీ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ తెలిపారు.గరికిపాటి నరసింహారావు మంథని కి ఆహ్వానించుటకు ఒక కమిటీ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.ఈ కమిటీలో కన్వీనర్ గా మంథని అయ్యప్ప ఆలయ కమిటీ అధ్యక్షులు ఒడ్నాల శ్రీనివాస్ ప్రవళిక ఆహ్వానితులుగా కొంతం సత్యనారాయణ,కొండ శంకర్ విజయలక్ష్మి సభ నిర్వాహకులుగా అవధాని మోహన్ శర్మలను నియమించారు.మొదట మంత్రి శ్రీధర్ బాబు మాతృమూర్తి జయప్రద స్వామి వారిని సన్మానించారు. మంత్రపురి ధర్మ ప్రచార సమితి మంథని ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం భక్తుల సందడితో పండుగ వాతావరణాన్ని కలిగించింది.సాయంత్రం ఆరు గంటల నుండి ఎనిమిది గంటల వరకు మంథనిలోని మణికంఠ కళా ప్రాంగణం అయ్యప్ప ఆలయ కమిటీ భక్త బృందం పట్టణ పురవీరుల గుండా గరికపాటిని ఊరేగించారు.గాంధీ చౌక్ నుండి భక్త బృందంచే కోలాటాలతో వేద పండితుల వేదా ధ్యయనంతో పురవీధుల నుండి శోభాయాత్రతో శోభాయమానంగా కొనసాగింది.ఈ కార్యక్రమం ఏర్పాట్లను మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్,వైస్ చైర్మన్ ముసుకుల సయేందర్ రెడ్డి పర్యవేక్షించారు.వారి కుటుంబ సభ్యులను అయ్యప్ప దేవాలయ కమిటీ సన్మానించిన తర్వాత కార్యక్రమం ప్రారంభించారు.మంథని పుర ప్రముఖులు సుదూర ప్రాంతాల నుంచి వచ్చేటువంటి భక్త బృందం అందరూ ఆహ్వానితులుగా భావించి సహకరించాలన్నారు..

# అదిలాబాద్ జిల్లా జైల్లో ఉన్న బాల్క సుమన్ పరామర్శించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**అక్షర వేదం, మంచిర్యాల్, ఫిబ్రవరి 24** అదిలాబాద్ జిల్లా జైల్లో ఉన్న మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, ఇతర పార్టీ నేతలను.. పార్టీ ప్రజా ప్రతినిధులు సీనియర్ నేతలతో కలిసి పరామర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.కేటీఆర్ ప్రసంగంలోని ముఖ్యమైన అంశాలు.రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల్లో ఎన్ని అరాచకాలు చేసినా కాంగ్రెస్ పార్టీకి, భారతీయ జనతా పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పారు. మా పార్టీ అభ్యర్థులను బెదిరించడం, భయపెట్టడం, దాడులు చేయడం కాంగ్రెస్ పార్టీ చేసింది. ఇదే కాకుండా ప్రజలు ఇచ్చిన తీర్పును అపహాస్యం చేసే విధంగా అనేక మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ చేసిన అరాచకాలను, దుర్మార్గాలను మొత్తం రాష్ట్రం గమనించింది.మంచిర్యాల జిల్లా క్యాతన్పల్లి మున్సిపాలిటీలో మా పార్టీకి 10 స్థానాలు, మాతో పొత్తులో ఉన్న సిపిఐ పార్టీకి 4 స్థానాలు - మొత్తం 14 స్థానాలు వస్తే అధికారం చేజిక్కకుండా కాంగ్రెస్ పార్టీ అరాచకాలు చేసింది. కేవలం ఏడు స్థానాలు 22 స్థానాల్లో గెలిచినా అప్రజాస్వామికంగా ఆ మున్సిపాలిటీని దక్కించుకునే అధికార దాహం, కక్కుర్తి కాంగ్రెస్ పార్టీ చూపించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన మేరకు స్థానిక మంత్రి వివేక్ దురాగతాలు, అధికార యంత్రాంగం పూర్తిగా అరాచకంగా ప్రవర్తించి ప్రజలు ఇచ్చిన తీర్పును అపహాస్యం చేశారు.కేవలం అక్కడే కాకుండా అనేక ప్రాంతాల్లో, ముఖ్యంగా రంగారెడ్డిలోని ఇబ్రహీంపట్నం వంటి చోట్ల కూడా ఇదే రకమైన అరాచకాన్ని కాంగ్రెస్ పార్టీ చేసింది. అయితే క్యాతన్పల్లిలో ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా మా 14 మంది కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీకి లొంగకుండా నిలబడితే, మా పార్టీ మహిళా కౌన్సిలర్ల మీద కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు అసభ్యంగా ప్రవర్తించి దాడికి దిగినా అక్కడ ఉన్న మంత్రి గానీ, ఎంపీ గానీ నవ్వుకుంటూ చూశారు కానీ నిలువరించే ప్రయత్నం చేయలేదు. ఇంత దిగజారుడు రాజకీయం బహుశా దేశ చరిత్రలో ఎక్కడ కూడా జరిగి ఉండదు.మరోవైపు జనగామలో కూడా దళిత మహిళా కౌన్సిలర్ను చేయి పట్టి బలవంతంగా గుంజి చిల్లరగా ప్రవర్తించారు. అయితే క్యాతన్పల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్ అరాచకాలను అధికారుల అక్రమాలను ప్రశ్నిస్తే మా మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ గారితో పాటు మూల రాజిరెడ్డిని, ఇంకొంతమంది పార్టీ నేతలను అరెస్ట్ చేసి ఆదిలాబాద్ జిల్లా జైలుకు తరలించారు. అయితే అరాచకాలను అడ్డుకున్నందుకే మా పార్టీ నాయకుల పైన అక్రమ కేసులు పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం మరి సొంత పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి కానీ, బీజేపీ ఎంపీ అరవింద్ కానీ అడ్డగోలుగా బూతులు తిట్టిన, బట్టలు ఊడదీసి కొడతా అన్న, ఈడియట్ అంటూ యూజ్ లెస్ ఫెలో అంటూ మాట్లాడిన ఎలాంటి కేసులు పెట్టలేదు పోలీసులు.అయితే రాష్ట్ర డీజీపీ ఒక పార్టీకి ఒక న్యాయం, కాంగ్రెస్ - బీజేపీకి ఇంకో న్యాయం అన్నట్లు వ్యవహరిస్తున్నాడు. కాంగ్రెస్ పార్టీ, బీజేపీ పార్టీ నాయకుల అరాచకాలు డీజీపీకి కనిపించడం లేదా అని కేటీఆర్ ప్రశ్నించారు. మరోవైపు క్యాతన్పల్లి మున్సిపాలిటీలో ఒక్కొక్కరికి మూడు కోట్ల రూపాయల డబ్బులు ఆశ చూపినా నిజాయితీ కలిగిన బిడ్డలుగా కౌన్సిలర్లు లొంగలేదు. మీ పైసలు వద్దు, ఖచ్చితంగా మా నాయకుడు కేసీఆర్ వెంట ఉంటాం, మా సోదరుడు సుమన్ గారి వెంట ఉంటామంటూ అండగా నిలబడ్డారు. ఇంత బలంగా నిలబడిన మా పార్టీ కౌన్సిలర్లకు, పొత్తు ధర్మానికి అనుగుణంగా నిలబడిన సిపిఐ నాయకులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అయితే సుమన్ని జైల్లో పెట్టి పైశాచిక ఆనందం పొందుతున్న వాళ్ళకి ఒక్కటే చెబుతున్నా. సుమన్కి ఇవాళ జైలుకు పోవడం కొత్త కాదు, ఉద్యమ కాలంలో అనేకసార్లు జైలుకు పోయిండు, ఆరు నెలలకు పైగా వివిధ సందర్భాల్లో జైల్లో ఉన్నాడు. పోలీసుల అరాచకాలు, పోలీస్ స్టేషన్లు అయితే లెక్కలో లేనంత గొప్పగా పోరాటం చేసిండు. అలాంటిది రేవంత్ రెడ్డి ఈ అక్రమ కేసుతో మా నాయకుడిని భయపెట్టిస్తామంటే ఎవరూ భయపడరు. ఒక్కటి మాత్రం గుర్తు పెట్టుకో రేవంత్ రెడ్డి, మళ్ళీ నువ్వు చిప్పకూడు తినే టైం వస్తుంది. తప్పకుండా ఆ రోజు నువ్వు తగిన శిక్షను అనుభవిస్తావు.రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి కూడా పెద్ద పెద్ద సినిమా డైలాగులు కొట్టినాడు - రెడ్ బుక్ ఉండదు, పింక్ బుక్ ఉండదు, కాకి బుక్ ఉంటుంది అని. మరి ఈరోజు కాకి బుక్ ఎక్కడికి పోయింది? మీ పోలీసులను యూజ్ లెస్ ఫెలో అన్న, బట్టలు ఊడదీసి కొడతా అన్న కేసు ఎందుకు పెట్టడం లేదు? రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ కేంద్రంలో అధికారంలో ఉంది కాబట్టి వాళ్లకు ఒక నీతి, ప్రతిపక్షంలో ఉన్నాము కాబట్టి మాకు ఒక నీతి అనే విషయాన్ని డీజీపీ తెలియజేయాలి. డీజీపీ గానీ, రేవంత్ రెడ్డి గానీ అధికారం ఎవడికీ శాశ్వతం కాదన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. రానున్న రెండు సంవత్సరాల్లో కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారు, రాష్ట్రంలో గులాబీ జెండా ఎగురుతుంది. కచ్చితంగా మీ అరాచకాలకు అప్పుడు తగిన శిక్షను అనుభవిస్తారు. ఈరోజు చట్టాలను, ప్రజాస్వామ్యాన్ని, న్యాయాన్ని, రాజ్యాంగాన్ని తుంగలో తొక్కే ప్రతి ఒక్కరిని వదిలిపెట్టకుండా ఎక్కడున్నా పట్టుకొని కచ్చితంగా శిక్షిస్తాం.

ఇక ఎలక్షన్ కమిషన్ కూడా ప్రజాస్వామికంగా, రాజ్యాంగబద్ధంగా పనిచేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం. వెంటనే క్యాతన్పల్లి మరియు ఇబ్రహీంపట్నం, ఖానాపూర్లో ఎన్నికలు నిజాయితీగా, పారదర్శకతగా పెట్టాలి. సీసీ కెమెరాల మధ్య సీనియర్ అధికారుల పర్యవేక్షణలో ఎన్నికలు జరగనివ్వండి, గెలిచిన వాళ్లను ప్రమాణ స్వీకారం చేయనియ్యండి. రాష్ట్రంలోని కొంతమంది పోలీసులు కూడా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కన్నా దారుణంగా పనిచేస్తున్నారు. అలాంటి వాళ్ళు అవసరమైతే కాంగ్రెస్ కండువాలు కప్పుకుని పనిచేయాలని హెచ్చరిస్తున్నాము. ఎవరు ఎవరైతే తప్పులు చేశారో వాళ్ళందరినీ గుర్తుంచుకొని కచ్చితంగా వాళ్లను వదిలిపెట్టేది లేదు. మా ఎమ్మెల్యే ఆదివాసీ బిడ్డ కోవ లక్ష్మి పైన కూడా అక్రమంగా కేసు పెట్టారు. నిజాయితీగా పార్టీ పని చేసి, ప్రజాస్వామికంగా ప్రజల తీర్పును గౌరవించేలా కాపాడుకోవడమే ఆమె చేసిన తప్పా? ఇలా అడ్డగోలుగా అక్రమ కేసులు పెడుతున్న ప్రతి ఒక్కరూ రానున్న రోజుల్లో శిక్ష అనుభవించక తప్పదు. ఈ మొత్తం మున్సిపల్ ఎన్నికల దుర్మార్గాలను ఎలుగెత్తి బయటకు తీసుకువచ్చిన మీడియాకి, సోషల్ మీడియాలో బలంగా మా పార్టీ తరపున పనిచేసిన సోషల్ మీడియా వారియర్లకు, ప్రజలకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.ఈరోజు కూడా భారీ ఎత్తున తరలి వచ్చిన పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ప్రతి ఒక్కరికి పార్టీ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.